TELTEL12349

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులకు ఇదే మా ఆహ్వానం

అనతి కాలంలోనే విశేష ఆదరణ పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న మన సాక్షి గొంతుక తెలుగు దినపత్రిక అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు చేరుయ్యేందుకు సుముహూర్తం సిద్ధమయ్యింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనుభవం, ఆసక్తి కలిగిన విలేకరులకు ఇదే మా ఆహ్వానం.

చీఫ్ ఎడిటర్ : చింతల మధుకృష్ణ
7095686969
ఎడిటర్ : గుండ రాజు
96763 33440



RNI: TELTEL12349
మన సాక్షి
గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 1 | సంచిక : 4 | 21 - 3 - 2024 గురువారం | పేజీలు : 6 | వెల.4/-

# ఫిన్‌లాండ్



## హ్యాపియెస్ట్ కంట్రీ ఇన్ ద వరల్డ్

- నేడు అంతర్జాతీయ సంతోష దినం
- సంతోష దేశాల ర్యాంకింగ్స్ విడుదల
- టాప్ టెన్‌లో లేని అమెరికా, జర్మనీలు
- 126వ ప్లేస్ లో భారత్
- చిట్ట చివరి ర్యాంక్ అఫ్గనిస్థాన్‌కే



ప్రపంచంలో అత్యంత సంతోషకరమైన దేశాల జాబితాలో ఫిన్‌లాండ్ మరోసారి అగ్రస్థానంలో నిలిచింది. వరుసగా ఏడోసారి 2024లో కూడా ఆ దేశం టాప్ ప్లేస్‌లో నిలిచిందని ఐక్య రాజ్యసమితి విడుదల చేసిన తాజా రిపోర్ట్ పేర్కొంది. డెన్మార్క్, ఐస్‌లాండ్, స్వీడన్ టాప్10 జాబితాలో చోటు దక్కించుకున్నాయి. 2020లో తాలిబన్ నియంత్రణలోకి వెళ్లిన ఆఫ్ఘనిస్థాన్ చిట్టచివరన 143వ స్థానంలో నిలిచింది. ఇక భారత్ గతేడాది మాదిరిగానే 126వ స్థానంలో నిలిచింది. మొత్తం 143 దేశాలను పరిగణనలోకి తీసుకున్నట్టు రిపోర్ట్ పేర్కొంది. 12వ స్థానంలో కోస్టారికా, 13వ ర్యాంకులో కువైట్ నిలిచాయి.

### టాప్-10లో అమెరికా, జర్మనీ

ఈ నివేదికను ప్రచురించడం మొదలుపెట్టిన తర్వాత మొట్ట మొదటిసారి అమెరికా, జర్మనీ టాప్10లో చోటు దక్కించుకోలేకపోయాయి. యూఎస్ఏ 23వ స్థానంలో, జర్మనీలు 24వ ర్యాంకులో నిలిచాయి. ఎక్కువ జనాభా కలిగిన దేశాలు ర్యాంకింగ్స్‌లో వెనుకబడ్డాయని రిపోర్ట్ తెలిపింది. టాప్ 10 దేశాలలో నెదర్లాండ్స్, ఆస్ట్రేలియా దేశాలలో మాత్రమే 15 మిలియన్ల కంటే ఎక్కువ జనాభా ఉన్నారు. టాప్ 20 దేశాలలో కెనడా, యూకే మాత్రమే 30 మిలియన్లకు పైగా జనాభాను కలిగి ఉన్నాయని ఐరాస రిపోర్ట్ తెలిపింది. జీవితంపట్ల సంతృప్తి, దేశ తలసరి జీడీపీ, సామాజిక మద్దతు, ఆయుర్దాయం, స్వేచ్ఛ, దాతృత్వం వంటి అంశాల ఆధారంగా దేశాల ర్యాంకింగ్‌ను నిర్ణయించినట్టు వెల్లడించింది.

# స్టూడెంట్స్‌కి గుడ్ న్యూస్

- ఇంటర్ విద్యార్థులకు చాన్స్
- ఉచిత డిగ్రీతో పాటు ఉద్యోగం ఆఫర్
- వెల్లడించిన మైనార్టీస్ రెసిడెన్షియల్ విద్యాసంస్థ



హైదరాబాద్,      తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ విద్యాసంస్థల (టీఎంఆర్ఈఐఎస్)కు చెందిన ఇంటర్ విద్యార్థులకు ఉచితంగా డిగ్రీ కోర్సుతో పాటు ఉద్యోగం ఇవ్వనున్నట్లు కార్యదర్శి ఆయేషా ఖాన్ తెలిపారు. టీఎంఆర్ఈఐఎస్, ఎంఎస్ఎన్ లేబరేటరీస్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈ అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎంపీసీ, బైపీసీ, ఫార్మా టెక్నాలజీ, ఎంఎల్టి బ్రిడ్జి కోర్సు ద్వారా 2023లో ఇంటర్ పాసైన లేదా మార్చి 2024లో రాయనున్న అభ్యర్థులు అర్హులు. 55శాతం ఉత్తీర్ణతా మార్కులు కలిగి ఉన్న 20 ఏళ్ల లోపు అభ్యర్థులు అర్హులుగా తెలిపారు.

### క్యాంపస్ సెలక్షన్స్..

ఈ నెల 21న టీఎంఆర్‌జే కరీంనగర్ బాలికలు2, కరీంనగర్ బస్టాండ్ సమీపంలో, 22న టీఎంఆర్ వొకేషనల్ జూనియర్ కాలేజీ నిజామాబాద్ బాలురు4, నిజామాబాద్ ధర్మారం, 23న టీఎంఆర్ జూనియర్ కాలేజీ నిర్మల్ బాలురు1, ఆర్టీఓ కార్యాలయం చించోలి సమీపంలో గల కేంద్రాల వద్ద క్యాంపస్ సెలక్షన్ జరగనుంది. ఎంపికైన విద్యార్థులకు రూ.11వేల నెలసరి జీతం, తొలి రెండు సంవత్సరాలు రాయితీతో కూడిన వసతి సౌకర్యం, ఉచిత రవాణ సదుపాయం, తొలి రోజు నుంచి కంపనీ చట్టాలకు అనుగుణంగా అభ్యర్థులు ఉండటంతో పాటు, ఎంపకైన అభ్యర్థులతో పాటు కుటుంబ సభ్యులకు ఈఎస్ఐ సౌకర్యం ఉంటుందని తెలిపారు

# తొలిదశ పోలింగ్

- 21 రాష్ట్రాలలోని 102 లోక్‌సభ స్థానాలు
- ఇవ్వాల్టి నుంచే నామినేషన్ల స్వీకరణ
- ఈ నెల 27 వరకు నామినేషన్లకు అవకాశం
- ఉపసంహరణకు ఆఖరు తేది మార్చి 30
- తమిళనాడులోని 39 స్థానాలకు ఏప్రిల్ 19న పోలింగ్
- మొత్తం ఏడు దశలలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు

## నోటిఫికేషన్ విడుదల



లోక్‌సభ ఎన్నికలు 2024లో భాగంగా ఏప్రిల్ 19న జరగనున్న తొలి దశ పోలింగ్‌కు కేంద్ర ఎన్నికల సంఘం నేడు నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్రపతి తరపున ఎన్నికల సంఘం ఈ నోటిఫికేషన్ జారీ చేసింది. నామినేషన్ పత్రాల సమర్పణకు ఈ నెల 27 చివరి తేదీగా ఉంది. అయితే బీహార్‌లో 27న పండుగ ఉండడంతో 28 వరకు ఎలక్షన్ కమిషన్ అవకాశం కల్పించింది. మార్చి 28 నామినేషన్ పత్రాల పరిశీలన ఉంటుందని, బీహార్‌లో మార్చి 30న పరిశీలన ఉంటుందని వివరించింది. ఇక నామినేషన్ల ఉపసంహరణ గడువు మార్చి 30 అని, బీహార్‌లో ఏప్రిల్ 2 వరకు అవకాశం ఉంటుందని వివరించింది.

### తొలి విడతలో ఇవే..

నోటిఫికేషన్‌తో దేశవ్యాప్తంగా 21 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 102 లోక్ సభ స్థానాలకు ఏప్రిల్ 19న పోలింగ్ జరగనుంది. అత్యధికంగా తమిళనాడులో 39 ఎంపీ స్థానాలకు ఒకే విడతలో పోలింగ్ నిర్వహించనున్నారు. రాజస్థాన్‌లో 12 సీట్లు, ఉత్తరప్రదేశ్‌లో 8, మధ్యప్రదేశ్‌లో 6, అసోం, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో 5 స్థానాల చొప్పున, బీహార్‌లో 4, పశ్చిమ బెంగాల్‌లో 3, మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ రాష్ట్రాల్లో 2 సీట్ల చొప్పున, ఛత్తీస్‌గడ్, మిజోరం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర, అండమాన్ నికోబార్, జమ్మూకశ్మీర్, లక్షద్వీప్, పుదుచ్చేరిల్లో ఒక్కో స్థానానికి పోలింగ్ జరగనుంది. ఇక వరుసగా ఏప్రిల్ 26, మే 7, మే 13, మే 20, మే 25, జూన్ 1 తేదీలలో తదుపరి దశ ఎన్నికలు జరగనున్నాయి. జూన్ 4న కౌంటింగ్ జరగనుంది.

### ఏడు దశలలో మొత్తం ఎన్నికలు

లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం మార్చి 16న షెడ్యూల్ విడుదల చేసింది. మొత్తం ఏడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 19న తొలి విడత పోలింగ్, జూన్ 1న తుది విడత పోలింగ్ నిర్వహించనున్నారు. జూన్ 4న లోక్ సభ ఎన్నికల ఫలితాలతోపాటు నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడి కానున్నాయి.

చిన్నారిని చంపింది

# ఇదే చిరుత!

- ఏడు నెలల తర్వాత గుర్తింపు
- బంధించిన నాలుగో చిరుతే దాడి చేసింది
- ఆరు చిరుతలను పట్టుకున్న ఫారెస్ట్ ఆఫీసర్లు
- జూ పార్కులో సంరక్షణకు చర్యలు



తిరుమల నడక మార్గంలో గతేడాది ఆగస్టులో లక్షిత అనే బాలికపై చిరుత దాడి చేసి చంపేసింది. అయితే.. లక్షితపై దాడి చేసిన చిరుతను అటవీశాఖ అధికారులు గుర్తించారు. అలిపిరి మార్గంలో బంధించిన నాలుగో చిరుతే.. చిన్నారి లక్షితపై దాడి చేసినట్లు తేల్చేశారు. లక్షితను చిరుత చంపిన ఘటన తర్వాత మొత్తం ఆరు చిరుతలను టీటీడీ , అటవీశాఖ అధికారులు బంధించారు. అయితే లక్షితపై దాడి చేసి చంపిన ఈ చిరుతను జూ పార్కులోనే సంరక్షించాలని టీటీడీ నిర్ణయించింది.

# పట్టాలపైకి బుల్లెట్ రైలు

- 2026లో ప్రాజెక్టు కార్యరూపం
- తొలుత సూరత్ నుంచి బిలిమోరా వరకు
- 2028 నాటికి ముంబయి వరకు సర్వీసులు
- రైజింగ్ భారత్ సమ్మిట్‌లో కేంద్రమంత్రి అశ్వనీ వైష్ణవ్

రెండేళ్ల సమయం



దేశంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బుల్లెట్ రైలు ప్రాజెక్టుకు సంబంధించి కేంద్రం రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కీలక ప్రకటన చేశారు. 2026 నాటికి ఈ రైలు పట్టాలెక్కుతుందని చెప్పారు. 'రైజింగ్ భారత్ సమ్మిట్'లో పాల్గొన్న ఆయన బుల్లెట్ రైలు ప్రాజెక్టుపై మాట్లాడారు. అహ్మదాబాద్ ముంబై మధ్య నిర్మిస్తున్న ఈ ప్రతిష్టాత్మక తొలి బుల్లెట్ రైలు సర్వీసును 2026 నాటికి ప్రారంభిస్తామని వెల్లడించారు. మొదట గా గుజరాత్‌లోని సూరత్ నుంచి బిలిమోరా వరకు దీన్ని నడపనున్నట్లు చెప్పారు. 2028 నాటికి ముంబై అహ్మదాబాద్ మార్గంలో సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తాయని చెప్పారు. కాగా, ముంబై అహ్మదాబాద్ మధ్య హైస్పీడ్ రైలు మార్గాన్ని నిర్మిస్తున్నారు. జపాన్ షింకన్‌సెన్ టెక్నాలజీని ఉపయోగించి హైస్పీడ్ రైలు మార్గాన్ని కేంద్రం నిర్మిస్తున్నది. రూ.1.10 లక్షల కోట్లతో చేపట్టిన ఈ ప్రాజెక్టును 2022 నాటికి పూర్తి చేయాలని భావించినప్పటికీ భూసేకరణలో అడ్డంకుల కారణంగా కొంత జాప్యం జరిగింది. 2026 నాటికి దక్షిణ గుజరాత్‌లోని సూరత్, బిలిమోరా మధ్య మొదటి దశ బుల్లెట్ రైలును నడపాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్నది. ఇక ఈ మొత్తం కారిడార్ పొడవు 508.17 కిలోమీటర్లు. ఇది అందుబాటులోకి వస్తే అహ్మదాబాద్ నుంచి ముంబైకి కేవలం 2.58 గంటల్లోనే ప్రయాణాన్ని పూర్తిచేయవచ్చు.



# వివాహేతర బంధం

## మహిళ దారుణ హత్య

- కాకినాడలో జంట హత్యల కలకలం
- సహజీవన భాగస్వామిని, ఆమె ప్రియుడిని చంపేసిన యువకుడు
- మరో మహిళ పైనా కత్తితో దాడి.. మహిళ పరిస్థితి విషమం
- కేసు దర్యాప్తు చేస్తున్న కాకినాడ పోలీసులు

ఓవైపు తనతో సహజీవనం చేస్తూనే.. మరో వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుందనే కోపంతో ఓ వ్యక్తి దారుణానికి తెగబడ్డాడు. ఇద్దరినీ రెడ్ హాండెడ్‌గా పట్టుకుని కత్తితో దాడి చేశాడు. దీంతో ఇద్దరూ అక్కడికక్కడే చనిపోగా.. వారికి సహకరించిందనే ఉద్దేశంతో ఓ వృద్ధురాలిపైనా దాడి చేశాడు. కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం చేబ్రోలు శివార్లలో చోటుచేసుకుందీ ఘోరం.

### వివాహేతర సంబంధమే కారణం..

చేబ్రోలుకు చెందిన పోసిన శ్రీను(45), పెండ్యాల లోవమ్మ(35)ను అదే గ్రామానికి చెందిన లోక నాగబాబు కత్తితో నరికి విచక్షణారహితంగా హత్య చేశాడు. అనంతరం లోవమ్మ తల్లి రామలక్ష్మిపై కత్తితో దాడి చేశాడు. ఆమె పరిస్థితి విషమంగా ఉండటంతో పిఠాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. లోవమ్మ, లోక నాగబాబు కొన్నాళ్లుగా సహజీవనం చేస్తున్నారని తెలిపారు. అయితే, ఇటీవల పోసిన శ్రీనుతో లోవమ్మ అక్రమ సంబంధం పెట్టుకుంది.

### రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని దారుణం

ఈ విషయం తెలియడంతో నాగబాబు కోపంతో ఊగిపోయాడు. వారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని శ్రీను, లోవమ్మలపై కత్తితో పొడిచి చంపేశాడు. అక్రమ సంబంధానికి సహకరించిందనే ఉద్దేశంతో లోవమ్మ తల్లి రామలక్ష్మిపైనా నాగబాబు దాడి చేశాడు. తీవ్రంగా గాయపడ్డ రామలక్ష్మిని స్థానికులు ఆసుపత్రిలో చేర్పించారు. కాగా, విభేదాల కారణంగా భర్తకు దూరంగా ఉంటున్న లోవమ్మకు ఇద్దరు కుమారులు, ఓ కుమార్తె ఉన్నారు. పోసిన శ్రీనుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.



# సీపీ రాధాకృష్ణన్ బాధ్యతల స్వీకరణ

- ఇన్‌చార్జిగా వచ్చిన ఝార్ఖండ్ గవర్నర్
- తెలంగాణ గవర్నర్లు అందరూ తమిళులే
- రాజ్‌భవన్‌లో ప్రమాణ స్వీకారం చేయించిన హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ అరాదె
- హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

తమిళిసై రాజీనామాతో ఖాళీ అయిన తెలంగాణ గవర్నర్ పోస్టులో ఝార్ఖండ్ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ఇన్‌చార్జ్ గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు. రాజ్ భవన్‌లోని దర్బార్ హాల్‌లో బుధవారం ఉదయం జరిగిన ప్రమాణస్వీకార కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాదె ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. సీఎం రేవంత్‌రెడ్డి, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ తదితరులు హాజరయ్యారు.

### తెలంగాణ గవర్నర్లు అందరూ తమిళులే

తమిళిసై పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ పనిచేసిన నేపథ్యంలో రాధాకృష్ణన్‌కు కూడా ఆ బాధ్యతలు అప్పగించారు. కాగా, రాధాకృష్ణన్ గతేడాది ఫిబ్రవరిలో ఝార్ఖండ్ గవర్నర్‌గా నియమితులయ్యారు. తమిళనాడుకు చెందిన రాధాకృష్ణన్ గతంలో ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా పనిచేశారు. కాగా, తెలంగాణ ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకు నియమితులైన గవర్నర్లు అందరూ తమిళనాడు వారే కావడం గమనార్హం.

# బీజేపీలో చేరిన తమిళిసై

- ప్రత్యక్ష రాజకీయాల్లోకి మాజీ గవర్నర్
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కిషన్‌రెడ్డి
- చెన్నై సెంట్రల్ లేదా, తూత్తుకూడి నుంచి లోక్‌సభకు పోటీ

తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. ఈ మేరకు బుధవారం ఉదయం కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. తమిళిసైకి కిషన్ రెడ్డి కమలం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాగా, దాదాపు 20 ఏళ్లకు పైగా రాజకీయాల్లో చురుకుగా ఉన్న తమిళిసై.. బీజేపీలో క్రియాశీలకంగా పనిచేశారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో దక్షిణ చెన్నై పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం ఆమెను కేంద్రం తెలంగాణకు గవర్నర్‌గా నియమించింది. 2019 సెప్టెంబర్ 8న తెలంగాణ గవర్నర్‌గా తమిళిసై నియమితులయ్యారు. ఆ తర్వాత పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా కూడా అదనపు బాధ్యతలు చేపట్టారు. ప్రత్యక్ష రాజకీయాలంటే ఇష్టమున్న ఆమె.. లోక్‌సభ ఎన్నికలకు ముందు గవర్నర్ పదవికి రాజీనామా చేశారు. ప్రజా సేవ కోసం తిరిగి వెళ్తున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే ఆమె తిరిగి బీజేపీలో చేరారు. తమిళనాడులోని చెన్నై సెంట్రల్ లేదా తూత్తుకుడి ఎంపీ స్థానం నుంచి తమిళిసై పోటీ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# అది ఫేక్ ఎన్‌కౌంటర్

- 18 ఏండ్ల తర్వాత తుది తీర్పు
- 13 మంది పోలీసులకు జీవిత ఖైదు
- ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ ప్రదీప్‌శర్మ దోషి
- అతడి ఆధ్వర్యంలోనే గుప్తా ఎన్‌కౌంటర్
- 18 ఏళ్లుగా సాగిన కేసు విచారణ
- ముంబయి హైకోర్టు సంచలన తీర్పు

18 ఏళ్లుగా కొనసాగుతున్న ఫేక్ ఎన్‌కౌంటర్ కేసులో తాజాగా ముంబయి హైకోర్టు సంచలన తీర్పును వెలువరించింది. నవంబర్ 11, 2006 ఢిల్లీలో గ్యాంగ్ స్టర్ చోటా రాజన్ సన్నిహితుడు రామ్‌నారాయణ్ గుప్తాది ఫేక్ ఎన్‌కౌంటరేనని నిర్ధారించింది. ఈ కేసులో మాజీ ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ ప్రదీప్ శర్మను జస్టిస్ రేవతి మోహితే దేరే, జస్టిస్ గౌరీ గాడ్సేతో కూడిన ముంబయి హైకోర్టు ధర్మాసనం దోషిగా తేల్చుతూ ఆయనకు జీవిత ఖైదు విధించింది.

**సెషన్స్ తీర్పుపై హైకోర్టు ఆగ్రహం**

2013లో ప్రదీప్ శర్మను నిర్దోషిగా ప్రకటిస్తూ సెషన్స్ కోర్టు ఇచ్చిన తీర్పుపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. 'శర్మ ఫేక్ ఎన్‌కౌంటర్ చేసినట్లు లభ్యమైన సాక్ష్యాలను ట్రయల్ కోర్టు పట్టించుకోలేదు. సాధారణ సాక్ష్యాధారాలు సైతం ఈ ఫేక్ ఎన్‌కౌంటర్‌లో అతని ప్రమేయం ఎలాంటిదో నిస్సందేహంగా రుజువు చేస్తున్నాయి' అని కోర్టు పేర్కొంది. అనంతరం, మూడు వారాల్లో సంబంధిత సెషన్స్ కోర్టులో లొంగిపోవాలని ధర్మాసనం శర్మతో ఈ కేసులోని దోషులను ఆదేశించింది. దీంతో పాటు 13 మంది పోలీస్ లకు ట్రయల్ కోర్టు విధించిన నేరారోపణ, జీవిత ఖైదును హైకోర్టు సమర్థించింది. మరో ఆరుగురు నిందితుల నేరారోపణ, జీవిత ఖైదును రద్దు చేసి వారిని నిర్దోషులుగా ప్రకటించింది.

# హస్తం గూటికి జడ్పీ చైర్ పర్సన్



మహబూబ్ నగర్ : మహబూబ్ నగర్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆమెతో పాటు దేవరకద్ర నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొండ శ్రీనివాస్ రెడ్డి కూడా హస్తం పార్టీలో చేరారు. రేవంత్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మధుసూధన్ రెడ్డి, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు వంశీ చంద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆశపడితే భంగపాటు!

- 71వేల మంది డిపాజిట్లు గల్లంతు
- లోక్‌సభ ఎన్నికల చరిత్ర ఇదే..
- వివరాలు వెల్లడించిన ఏడీఆర్ ట్రస్ట్



- 2019 ఎన్నికల్లో సుమారు 85 శాతం మంది అభ్యర్థులు డిపాజిట్ కోల్పోయారు. పోలైన ఓట్లలో ఆరోవంతు ఓట్లు రాకుంటే అప్పుడు ఆ డిపాజిట్ అమౌంట్‌ను ప్రభుత్వ ట్రెజరీకి మళ్లిస్తారు.
- ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా తొలి లోక్‌సభ ఎన్నికల నుంచి 91,160 అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేశారు. దాంట్లో 71,246 మంది తమ సెక్యూర్టీ డిపాజిట్‌ను కోల్పోయారు. ఆ సంఖ్య 78 శాతం ఉన్నట్లు ఈసీ డేటా ద్వారా తెలుస్తోంది.
- 1951లో జనరల్ అభ్యర్థులకు రూ.500, ఎస్సీ, ఎస్టీలకు రూ.250 సెక్యూర్టీ డిపాజిట్ ఉండేది. ప్రస్తుతం ఈ మొత్తాన్ని 25 వేలు, రూ.12,500కు పెంచారు.
- 2019 లోక్‌సభ ఎన్నికల్లో బీఎస్పీ అభ్యర్థులు అత్యధికంగా డిపాజిట్లు కోల్పోయారు. 383 మంది అభ్యర్థుల్లో 345 మందికి డిపాజిట్ దక్కలేదు. ఆ తర్వాత జాబితాలో కాంగ్రెస్ పార్టీ ఉన్నది. ఆ పార్టీ తరపు 421 మంది పోటీ చేయగా, దాంట్లో 148 మందికి డిపాజిట్ రాలేదు.
- 195152 లోక్‌సభ ఎన్నికల్లో 40 శాతం మంది డిపాజిట్ కోల్పోయారు. 1874 మంది అభ్యర్థులు పోటీపడితే దాంట్లో 745 మందికి డిపాజిట్ దక్కలేదు. అయితే ఆ తర్వాత లోక్‌సభ ఎన్నికల్లో ఈ ట్రెండ్ పెరిగింది.
- 1996లో జరిగిన 11వ లోక్‌సభ ఎన్నికల్లో 13952 మంది పోటీపడగా, దాంట్లో 12,688 మందికి డిపాజిట్ రాలే.

ఎన్నికలలో పోటీ చేయడం ఓ సవాల్. పేరుతోపాటు పరువు ప్రతిష్టకు సంబంధించిన విషయం కూడా. ఓటమి కూడా గెలుపులాగే ఉండాలని అందరూ కోరుకుంటారు. గట్టి పోటీ ఇచ్చాడు.. గెలిచి ఓడాడు..అని నలుగురూ అనుకునేలా పోటీ ఇవ్వాలని బరిలోకి దిగిన ప్రతి ఒక్కరూ కోరుకునే సంగతి. ఎన్నికల పోటీలో గౌరవానికి కనిష్ఠ కొలమానం డిపాజిట్ దక్కించుకోవడం. గెలిచిన అభ్యర్థికి పోలైన ఓట్లలో నిర్దిష్ట శాతం ఓట్లను పొందగలిగితే రాజకీయాల్లో పరువు నిలుపుకున్నట్లుగానే భావిస్తారు. ముందుగా ఎన్నికల్లో పోటీ చేయాలంటే సదరు అభ్యర్థి నామినేషన్ పత్రం దాఖలు చేయాలి. దానితోపాటే సెక్యూరిటీ డిపాజిట్ (నగదు మొత్తం) కట్టాలి. ఇది సాధారణ మొత్తం కావడంతో చాలా మంది సరదాగా కూడా పోటీ చేస్తుంటారు.

### పోటీపడే వారి సంఖ్య ఎక్కువే

దేశవ్యాప్త ఎన్నికలైన లోక్‌సభ పోలింగ్‌లో ఇలాంటి వారి సంఖ్య భారీగానే ఉంటుంది. వీరిలో చాలా మందికి డిపాజిట్ కూడా దక్కదు. భారతదేశ ఎన్నికల చరిత్రలో (లోక్‌సభ ఎన్నికలు) ఇలా డిపాజిట్లు కోల్పోయిన వారి సంఖ్య 71,000 మంది ఉన్నారంట. గెలిచిన అభ్యర్థిలో ఆరో వంతు ఓట్లు పడితేనే ఓడిన అభ్యర్థికి డిపాజిట్ వాపస్ ఇస్తారు. కానీ ఒకవేళ ఆరో వంత ఓట్లు పోలవ్వకుంటే, ఆ అభ్యర్థి డిపాజిట్ గల్లంతైనట్టే. లోక్‌సభ ఎన్నికల చరిత్రను పరిశీలిస్తే, జాతీయ పార్టీలకు చెందిన నేతలు తమ డిపాజిట్‌ను ఎక్కువ శాతం దక్కించుకోగలిగారని అసోసియేట్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్ (ఏడీఆర్) ట్రస్టీ సభ్యుడు జగదీప్ చోకర్ తెలిపారు.

# అదుపు తప్పిన ట్రాక్టర్

## కాలువలో బోల్తా.. డ్రైవర్ మృతి



**మంగపేట** : ములుగు జిల్లా మంగపేట మండలం జబ్బోని గూడెం గ్రామ సమీపంలో ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో మండల కేంద్రంలోని పొద్మూరుకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ ఎండీ.యాకూబ్ పాషా ( 40 ) మృతి చెందాడు. మంగపేట మండలం బోరు నర్సాపురం గ్రామంలో పట్టా భూములలో ఇసుక తరలించేందుకు రోడ్డు కోసం భిక్షంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని జబ్బోనిగూడెం సమీపంలోని ఓ రైతు భూమిలో నుండి మట్టి తరలిస్తున్నారు. ఈ క్రమంలో మట్టి లోడుతో వస్తున్న ట్రాక్టర్ అదుపు తప్పడంతో జబ్బోని గూడెం సమీపంలో నర్సింహ సాగర్ ప్రాజెక్ట్ ఎడమ కాలువలో బోల్తా పడింది. దీంతో ట్రాక్టర్ డ్రైవర్ ఎండీ.యాకూబ్ పాషా ట్రాక్టర్ కింద ఇరుక్కుపోయి సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. మృతుడికి భార్య రేష్మ, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. సమాచారం తెలుసుకున్న మంగపేట ఎస్సై గోదరి రవి కుమార్ తమ సిబ్బందితో సంఘటనాస్థలానికి చేరుకుని ట్రాక్టర్ క్రింద ఉన్న మృతదేహాన్ని స్థానికుల సహకారంతో బయటకు తీశారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న మంగపేట పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం యాకూబ్ పాషా మృతదేహాన్ని ఏటూరునాగారం సామాజిక వైద్యశాలకు తరలించారు.

## ఫోన్ మాట్లాడుతూ

# రైలెక్కితే జైలుకే

- రైల్వే స్టేషన్‌లో రీల్స్, ఫొటో షూట్ నిషేధం
- ప్రీ వెడ్డింగ్‌లపై సీరియస్ ఆంక్షలు
- సెల్‌లో మాట్లాడుతూ ట్రాక్ దాటినా భారీ జరిమానా
- నిబంధనలు ఉల్లంఘిస్తే ఆరు నెలలు కటకటాల్లోకే

ఫోన్ చూస్తూ.. మాట్లాడుతూ రైలు ఎక్కినా, దిగినా జైలు శిక్షతో పాటు జరిమానా కూడా విధిస్తామని దక్షిణ మధ్య రైల్వే అధికారులు హెచ్చరించారు.ఈ మేరకు బుధవారం ప్రకటన విడుదల చేశారు. అలాగే.. రైల్వే ట్రాక్‌పై సెల్ఫీలు తీసుకున్నా జైలు శిక్ష తప్పదన్నారు. పట్టాల వెంబడి రీల్స్, షార్ట్ ఫిల్మ్ లు, ప్రీ వెడ్డింగ్ షూట్లు, ఫొటోగ్రఫీ తీసుకుంటే కటకటాల్లోకి వెళ్లాల్సిందేనని పేర్కొన్నారు. రైళ్లు కదులుతున్న సమయంలో ఎక్కడం, దిగడం, పట్టాలు దాటడం కూడా నేరమేనని తెలిపారు.. ప్రయాణికులు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, సబ్‌వేలు, రోడ్ ఓవర్ బ్రిడ్జీలను ఉపయోగించాలన్నారు. నిబంధనలు ఉల్లఘించినట్లయితే భారతీయ రైల్వే చట్టం 1989లోని సెక్షన్ 147 ప్రకారం ఆరు నెలల వరకు జైలు శిక్ష లేదా రూ.వెయ్యి వరకు జరిమానా. లేదా రెండు శిక్షల విధిస్తారని వెల్లడించారు.

# కేంద్ర మంత్రి సభలో పవర్ కట్..




## చేసేది లేక జనరేటర్లతోనే మీటింగ్ కంప్లీట్ చేసిన బీజేపీ నేతలు

కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు కోతలు నిత్యకృత్యాలుగా మారాయి. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లోనే కరెంటు కోతలు ఇబ్బంది పెట్టగా.. తాజాగా కేంద్రమంత్రి పాల్గొన్న ఓ కార్యక్రమంలోనూ ఇదే రిపీట్ అయ్యింది. ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని సుంకిడి, ఉండం గ్రామాల్లో బుధవారం కేంద్రమంత్రి అర్జున్ ముండా పర్యటించారు. ఉండం గ్రామంలోని ఆయేషా గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అర్జున్ ముండా మాట్లాడుతుండగా సడెన్‌గా కరెంటు పోయింది. కేంద్రమంత్రి కంటే ముందు ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ మాట్లాడుతుండగా మైక్ సౌండ్ మూగబోయింది. అప్పుడు వెంటనే కరెంట్ వచ్చినా.. కొద్దిసేపటికే కేంద్రమంత్రి మాట్లాడుతుండగా మళ్లీ కరెంటు పోయింది. దాదాపు అరగంట సేపు కరెంట్ పోవడంతో అక్కడ గందరగోళ పరిస్థితి నెలకొంది. దీంతో కాంగ్రెసోళ్లు కావాలనే కరెంట్ కట్ చేశారని బీజేపీ నాయకులు, కార్యకర్తలు సెటైర్లు వేసుకున్నారు. ఇక చేసేది లేక జనరేటర్ల సహాయంతో కార్యక్రమాన్ని కొనసాగించారు.





## ఇంటి దేవుడు అంజన్న ఆశీస్సులతో అరుణమ్మ ప్రచారం షురూ..

- మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ ఎన్నికల ప్రచారం షురూ
- దేవరకద్ర నియోజకవర్గంలోని చిన్న రాజమూరు లోని ఇంటి దైవం ఆంజనేయస్వామి ఆశీస్సులు అందుకొని ఎన్నికల ప్రచార శంఖారావం పూరించిన ఎంపీ అభ్యర్థి అరుణమ్మ
- ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తాను విజయం సాధించేలా ఆశీస్సులు అందించాలని ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు మొక్కులు
- ఆశీర్వాచనాలు, స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించిన అర్చకులు
- పెద్ద సంఖ్యలో తరలొచ్చిన బీజేపీ ముఖ్య నాయకులు.. కార్యకర్తలు



మన సాక్షి గొంతుక:తెలంగాణ బ్యూరో

లోకసభ ఎన్నికల్లో బిజెపీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు ఆపార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ. బుధవారం దేవరకద్ర నియోజకవర్గం చిన్న రాజమూరులోని తమ ఇష్ట దైవం శ్రీఆంజనేయ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. రాబోయే ఎన్నికల్లో అఖండ విజయాన్ని అందించాలని వేడుకున్నారు. అనంతరం పార్లమెంట్ పరిధిలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు.డికె అరుణమ్మ క మాట్లాడు తూ మహబూబ్ నగర్ పార్లమెంట్ లో బీజేపీ గెలుపు ఖాయం.ఎవరెన్ని కుట్రలు చేసినా.. పాలమూరు ప్రజల ఆశీస్సులు, కేంద్రం లోని మోదీ ప్రభుత్వ పాలనా తీరే మమ్మల్ని గెలిపిస్తుంది.దేశం కోసం, సనాతన ధర్మం రక్షణ కోసం, సంస్కృతి పరిరక్షణ కోసం నరేంద్ర మోదీ మళ్ళీ ప్రధాని కావాల్సిందే మహబూబ్ నగర్ లోక్ సభ అభ్యర్థిగా పాలమూరులో తనను ప్రజలు ఆశీర్వదిస్తారన్న నమ్మకం ఉంది.తెలనగణలో బీజేపీ ప్రభంజనం మొదలైంది.. ఆ గాలికి కాంగ్రెస్, బిఆరెస్ కొట్టుకుపోవడం ఖాయంకాంగ్రెస్ పార్టీ ని ప్రజలు నమ్మే స్థితిలో లేరు.. బిఆరెస్ ని నమ్మి మోసపోయారు.. బీజేపీ తోనే ప్రజారంజక పాలన సాధ్యం అని ప్రజలు న్మతున్నారు కేంద్రంలో తీస్రి బార్ మోదీ సర్కార్.. ఖాయం,500 ఏళ్లగా ఎదురు చూస్తున్న హిందువుల చిరకాల కల రామమందిరం నిర్మించి.. బాల రాముని ప్రాణ ప్రతిష్ట చేసిన ధర్మ రక్షకుడు మన మోదీ,దేశం బాగుండాలన్నా.. దేశ భవిష్యత్ బాగుండాలన్నా.. కేంద్రంలో మరో మోదీ సర్కార్ రావాల్సిందే.. పాలమూరులో బీజేపీ సీటు గెలవాల్సిందే.. ఈ కార్యక్రమంలో బీసీ కమీషన్ మాజీ జాతీయ కార్యవర్గ సభ్యులు తల్లోజు ఆచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పద్మజారెడ్డి, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర కాంటెస్టెడ్ అభ్యర్థి ప్రశాంత్ రెడ్డి, బీజేపీ నాయకులు, యువ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో అంగన్వాడి భవనం

- నూతన అంగన్వాడి భవనం ప్రారంభంకు మోక్షం ఎప్పుడో
- పిల్లల పట్ల దయ చూపండి

మన సాక్షి గొంతుక/తరిగొప్పుల

తరిగొప్పుల మండలం లోని కమ్మరిపేట అంగన్వాడి కేంద్ర భవనం శిథిలావస్థకు చేరింది. కొద్దిపాటి వర్షం పడిన, గాలి వీచిన భవనం పై ఉన్న రేకులు ఎగిరిపోయే పరిస్థితి. ప్రస్తుత ఎండాకాలంలో అధిక ఉష్ణోగ్రత వల్ల భవనం పై ఉన్న రేకులకు ఎండ తగిలి భవనం లోపల ఉన్నవారికి రేకుల దగడు మరియు ఉబ్బర పోయడంతో పిల్లలు, గర్భిణీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గత కొన్ని సంవత్సరాల క్రితం నుండి కమ్మరిపేట అంగన్వాడి కేంద్రంకు ఎటువంటి సొంత భవనం లేకపోవడంతో చిన్నపిల్లల, గర్భిణీల ఇబ్బందులు చూడలేక స్థానిక బేడ బుడగ జంగాల సొసైటీ భవనం ఆ కుల సంఘం పెద్దలు తాత్కాలికంగా అంగన్వాడి కేంద్రం నిర్వహించుకోవడానికి అప్పగించారు. అప్పటినుండి ఆ భవనంలో ఎటువంటి అద్దె లేకుండా ఇప్పటివరకు నిర్వహించుకుంటూ వచ్చారు. ప్రస్తుతం కమ్మరిపేట అంగన్వాడి కేంద్రంలో 5గురు గర్భిణీలు, 6గురు బాలింతలు, ఏడాది నుండి మూడు సంవత్సరాల లోపు పిల్లలు 29 మంది, మూడు నుంచి ఆరు సంవత్సరాల లోపు పిల్లలు 13 మంది ఉన్నారు.



ప్రారంభానికి నోచుకొని ఉన్న కమ్మరిపేట అంగన్వాడి కేంద్ర భవనం



ప్రస్తుత కమ్మరిపేట అంగన్వాడి భవనం

నూతన అంగన్వాడి భవనం ప్రారంభంకు మోక్షం ఎప్పుడో

కమ్మరిపేట అంగన్వాడి కేంద్రంకు ఒక కొత్త భవనం నిర్మించాలి అంటూ పిల్లల తల్లిదండ్రులు కోరడంతో 2016 లో ఓ గుత్తేదారు భవన నిర్మాణం పనులు చేపట్టారు. నిధులు సరిగ్గా అందకపోవడంతో నిర్మాణం సగంలోనే నిలిపివేశారు. కొన్ని సంవత్సరాల తర్వాత మరో గుత్తేదారు భవన నిర్మాణం పనులు చేపట్టి పూర్తి చేశారు. భవన నిర్మాణం పూర్తయి సంవత్సరాలు గడుస్తున్నా ప్రారంభించపోవడానికి కారణాలు ఏమిటో....

పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు

ప్రస్తుతం ఉంటున్న కేంద్రంలో ఒకటే గది కావడంతో ఇరుకు గది లో గర్భిణులు, పిల్లలు అందులో కూర్చోవడానికి స్థలం లేక ఇబ్బంది పడుతున్నారు. ఇరుకు గదులకు తోడు గాలి, వెలుతురు తగినంత లేకపోవడం, తాగునీరు, మరుగుదొడ్ల కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్న అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు.

పిల్లల పట్ల దయ చూపండి

ప్రస్తుతం ఉంటున్న అంగన్వాడి కేంద్రంలో కనీస వసతులు లేక త్రీవ ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు కేంద్రం పక్కనే నీళ్లు నిలవడంతో పందులు అందులో బోర్రి నివాసం చేస్తూ ఉంటున్నాయి. దీనివల్ల దుర్గంధం వెదజల్లి దోమలు, ఈగలు వృద్ధి చెందడంతో పిల్లలు రోగాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రారంభానికి నోచుకుని ఉన్న అంగన్వాడి కేంద్ర భవనాన్ని ప్రారంభించాలని పిల్లలు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

## బాల్రెడ్డి నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం...!



### ఘన సన్మానాలతో శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

మన సాక్షి గొంతుక /బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల నూతన ఇంచార్జ్ నూకల బాల్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన సన్మానాలు చేశారు.బచ్చన్నపేట, నారాయణపురం, బసిరెడ్డిపల్లి, ఆలింపూర్ ,గంగాపూర్,కొడవ టూర్, నక్కవానిగూడెం, కేసిరెడ్డిపల్లి, ఇటికలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ సందర్భంగా జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, పలువురు మాట్లాడుతూ రానున్న రోజుల్లో మండల ఇన్చార్జి నూకల బాల్రెడ్డి ఆధ్వర్యంలో వారి నాయకత్వంలో పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని తెలియజేశారు. సందర్భంగా ఎంపీటీసీ ఎండి మసూద్ ,మాజీ మార్కెట్ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి, బోడిగం చంద్రరెడ్డి, పబ్బతి రవీందర్ రెడ్డి ,జెరిపోతుల నర్సయ్య, జేరిపోతుల చంద్రయ్య, అత్కురి లింగయ్య, ఒగ్గు సిద్ధి లింగం,రాజ్ మహమ్మద్, నాగమళ్ళ స్వామి, మైపాల్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి , జంగిటి నరేష్, గంగరబోయిన మహేందర్, రమేష్, శ్రీను, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.




## వడ్డెర్ల మీద ప్రభుత్వాల చిన్న చూపు

- వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటుకు డిమాండ్
- తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ గిరిశెట్టి రాజు



మన సాక్షి గొంతుక / కీసర మండలం :

వడ్డెరల మీద గత ప్రభుత్వాలు రాజకీయ పార్టీలు చిన్నచూపు చూస్తున్నాయని, ఉమ్మడి రాష్ట్రం నుంచి నేటి తెలంగాణ రాష్ట్రం వరకు అది కొనసాగుతూనే ఉందని తెలంగాణ వడ్డెర సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ గిరిశెట్టి రాజు కీసర మండలం దమ్మాయిగూడ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వడ్డెర సమస్యలపై చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ వడ్డెరలు అంటరాని వారి కులంగానే చూస్తున్నారని అప్పటి ఉమ్మడి రాష్ట్రం నుంచి నేటి ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం వరకు అది కొనసాగుతూనే ఉందని కనీసం వడ్డెర ఫెడరేషన్ పాలకమండలి ఏర్పాటుకు నోచుకోపోవడం లేదని, సొసైటీలకు రుణాలు మంజూరు విషయమై మరుగున పడేశారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్తగా బీసీ వర్గాలకు కార్పొరేషన్లో ఏర్పాటు చేశారు.కానీ అందులోకి వడ్డెరలకు మాత్రం చోటు లేకుండా చేశారని, ఇప్పటికైనా వీటితోపాటు వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి బడ్జెట్ కేటాయించి పాలక మండలిని ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## తెలంగాణ జర్నలిస్టు సంఘాల నాయకులు తెలంగాణ ఉద్యమకారుల ఫోరంలో చేరిక



మన సాక్షి గొంతుక/ హైదరాబాద్.ఉప్పల్ కాప్రా సర్కిల్

సామాజిక ప్రజాస్వామిక తెలంగాణ, తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వామ్యం, ఉద్యమకారుల ఆత్మగౌరవం, సంక్షేమ బోర్డు ఏర్పాటుకై పోరాటం చేస్తున్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం లో భాగస్వామ్యం అయితు ఉద్యమకారుల పక్షాన నిలిచేందుకు ముందుకొచ్చిన ప్రతి ఉద్యమకారునికి శుభాభివందనాలు తెలియజేస్తూ . బుధవారం ఉప్పల్ నియోజకవర్గ, కాప్రా సర్కిల్ పరిధిలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉప్పల్ నియోజకవర్గ చైర్మన్ తాడూరి గగన్ కుమార్ ఆధ్వర్యంలో.తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా.. దమరపల్లి నర్సింహా రెడ్డి, రాష్ట్ర కోఆర్డినేటర్ గా.. కీర్తి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా.. చిలుకూరి అఖిలేష్, ప్రొఫెసర్ సిహెచ్ పరందాములు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కోఆర్డినేటర్ గా.. దొమ్మటి కిరణ్ కుమార్ రావు ను నియమిస్తూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం.రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ నియామక పత్రాలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సుదర్శన్ రెడ్డి.కన్వీనర్ కందాల బల్దేవ్ రెడ్డి ఉపాధ్యక్షులు జెనిగా విష్ణువర్ధన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కారింగుల నరేందర్ గౌడ్ కోశాధికారి జంగా సుదర్శన్ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి బద్దినేని అనంతలక్ష్మి సనత్ నగర్ నియోజకవర్గ చైర్మన్ పూల సందీప్.తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రఘు నందన్ రావు



మన సాక్షి గొంతుక : గజ్వేల్ మార్చి 20

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ ఇటీవల అనారోగ్యానికి గురై హాస్పిటల్ లో చికిత్స పొంది క్షేమంగా ఇంటికి వచ్చిన విషయాన్ని తెలుసుకున్న బిజెపి పార్టీ దుబ్బాక మాజీ ఎమ్మెల్యే మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు బుధవారం గాడి పల్లి భాస్కర్ ను వారి స్వగృహంలో బిజెపి పార్టీ శ్రేణులతో కలిసి పరామర్శించారు ఈ సందర్భంగా రఘు నందన్ రావు మాట్లాడుతూ గాడిపల్లి భాస్కర్ మంచి రాజకీయ పరిణతి చెందిన వ్యక్తి అని వారి సేవలు ప్రజలకు ఎంతో అవసరమని వారు త్వరగా కోలుకోవాలని ఆరోగ్యాన్ని శ్రద్ధగా చూసుకోవాలని వారికి తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ధరం గురువారెడ్డి, కప్పెర ప్రసాదరావు, కుడిక్యాల రాములు, సింగం సత్తయ్య, గర్నెపల్లి కృష్ణమూర్తి, మనోహర్,యాదవ్,శ్రీనివాస్, యువ నాయకుడు గాడి పల్లి అనూప్,బి జె పి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం





మన సాక్షి గొంతుక /బచ్చన్నపేట మండలం

పోషణపక్షం మహోత్సవాల్లో పక్వాడ్ సందర్భంగా జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, గోపాల్ నగర్ లోని అంగన్వాడీ సెంటర్లో పోషణ విలువను ప్రాధాన్యత గురించి ఐసీడీసీఎ సూపర్వైజర్ మనోహర్ అంగన్వాడి టీచర్ లక్ష్మి పాల్గొని మాట్లాడుతూ,
తల్లులు, గర్భిణీలు బాలింతలు మరియు పిల్లలు పాల్గొని సంపూర్ణమైన ఆరోగ్యానికి తల్లిలు పిల్లలు ఎలా విధివిధానాలు పాటించాలని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో ముఖ్యమైన అంశాలు,చిరుధాన్యాలు ప్రమఖ్యత ను వివరిస్తూ గతంలో చిరుధాన్యాలను వాడిన వారు ఎలాంటి రోగాల బారిన పడలేదని, బిపి, షుగర్ లాంటి రోగాలు రావు అని వాటిని భోజనంగా వాడటం. అందులో ప్రోటీన్స్ విలువల గూర్చి తెలుసుకోవడానికి అగనివాడీ కేంద్రం ద్వారా అందించే సేవలు, పిల్లల పెరుగుదల అవసరమయ్యే ఆహారా పోషకాలు వివరించారు.అందరూ అంగనవాడీ ద్వారా అందించే ఆరోగ్యలక్ష్మి. సేవలను వినియోగించుకోవాలని తల్లి సరియైన ఆరోగ్య సూత్రాలు పాటించనట్లయితే పుట్టే బిడ్డ కూడ సంపూర్ణ ఆరోగ్యవంతులాగా పుడతారు. కావున తల్లులు సరియైన పోషకాలు గల ఆహార పదార్థాలను స్వీకరించాలి. తగిన వ్యాయామం చేయాలి అని తెలిపారు. ఈ సందర్భంగా అంగనవాడి భాగ్య ఆయా అంభవ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసిన జడ్పీటిసి దంపతులు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ(సీతక్క)ని జడ్పీటిసి దంపతులు మర్యాదా పూర్వకంగా కలిశారు.బుధవారం వారి నివాసంలో జనగామ జడ్పిటిసి నిమ్మతి దీపిక రెడ్డి,జనగామ మండల ప్యాక్స్ ఛైర్మన్ నిమ్మతి మహేందర్ రెడ్డి లు సీతక్క ను కలిసి పూల బొకే ను అందించారు.

## ములుగు బార్డర్ చెక్ పోస్టును తనిఖీ చేసిన గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి

**పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నియమావళి ప్రకారం జిల్లా చెక్ పోస్టుల వద్ద ముమ్మరంగా తనిఖీలు**

మన సాక్షి గొంతుక : గజ్వేల్ మార్చి 20



గజ్వేల్ రూరల్ సిఐ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ మేడమ్ ఆదేశానుసారం ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నియమావళి ప్రకారం జిల్లాలో చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అక్రమంగా ఎవరైనా ఎలాంటి ఆధారాలు లేని నగదు కానీ మద్యం మరియు ఓటర్లను ప్రలోభాలకు కురిచేసే వస్తువులను,మరియు మాదకద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు.చెక్ పోస్ట్ లో విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని 24×7 విధులు నిర్వహించాలని సూచించారు.

ప్రతి వాహనాన్ని క్షున్యంగా తనిఖీ చేయాలని, తనిఖీలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. వచ్చిపోయే వాహనాలను పరిశీలిస్తూ తనిఖీలు చేయాలని తెలిపారు.రాత్రి సమయాల్లో తనిఖీ చేసేటప్పుడు టార్చ్ లైట్ తప్పక ఉపయోగించాలని తెలిపారు.

# పార్లమెంట్ ఎన్నికలలో ఓటు హక్కు విలువ,సైబర్ నేరాల గురించి అవగాహన

- కల్పించిన మర్కూక్ ఎస్ఐ మధుకర్ రెడ్డి
- ఇన్సిడెంట్ ఫ్రీ ఎన్నికల నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుంది
- ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి
- ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధం





మన సాక్షి గొంతుక :మర్కూక్

పాములపర్తి గ్రామంలో మర్కూక్ ఎస్ఐ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పోలీస్ కమిషనర్ మేడమ్ ఆదేశానుసారం ఈరోజు పాములపర్తి గ్రామాన్ని సందర్శించి ఓటు హక్కు విలువ పార్లమెంట్ ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును
వినియోగించుకోవాలని సూచించారు,ఓటు వజ్రాయుధమని ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ద్వారా ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడంలో ఓటు యొక్క ప్రాధాన్యత చాలా గొప్పదని, ఓటు హక్కును ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా మీకు నచ్చిన వ్యక్తి కి ఓటు వేసే ప్రశాంతమైన వాతావరణం కల్పిస్తామని తెలిపినారు. ఓటు విషయంలో ఎవరైనా బెదిరింపులకు పాలుపడితే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని,లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100 లేద డయల్ 100కు కాల్ చేయాలని సూచించారు.మద్యానికి డబ్బులకు మరే ఇతర వస్తువులకు బానిసలు కావద్దని,మీకు నచ్చిన మెచ్చిన అభ్యర్థికి నిజాయితీగా,నిర్భయంగా ఓటు వేసి ఓటింగ్ శాతాన్ని పెంచాలని సూచించారు.ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిపించడానికి అన్ని రకాల ప్రణాళికలు తయారు చేయడం జరిగినది, గ్రామాలలో ఏ పార్టీ వారు వచ్చి ప్రచారం చేసిన అడ్డుకోవద్దని ప్రజాస్వామ్య దేశంలో ఎవరైనా ప్రచారం చేసుకోవచ్చని మీకు నచ్చిన మెచ్చిన వ్యక్తికి ఓటు వేయండి కానీ ప్రచారాన్ని మాత్రం అడ్డుకోవద్దని అడ్డుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపినారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో పారామిలటరీ దళాలతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపినారు.ఎన్నికల సంఘం ప్రవర్తన నియమావళి కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు.ఎన్నికలకు సంబంధించిన ఏదైనా ఫిర్యాదు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1950 కాల్ చేయాలని సూచించారు.భారత ఎన్నికల సంఘం నూతనంగా ప్రవేశ పెట్టిన సీ-విజిల్ యాప్ ఎన్నికల పోటీచేసే అభ్యర్థులు కానీ, అభ్యర్థులకు సంబంధించిన వ్యక్తులు కానీ ఓటు వెయ్యమని ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన, డబ్బులు ఆశ చూపి ప్రలోభ పెట్టినా, మద్యం డబ్బులు ఓటర్లకు సరఫరా చేసిన, ఎలాంటి నేరపూరిత చర్యలకు దిగిన, ఎన్నికల సంఘం నియమావళికి విరుద్ధంగా వ్యవహరించిన, అల్లర్లు, గొడవలకు పాల్పడిన వెంటనే గ్రామాల ప్రజలు యువకులు స్పందించి ఈ యాప్ మొబైల్ ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకుని ఫోటోలు వీడియోలు తీసి ఫిర్యాదు చేయాలని సూచించారు.సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని గుర్తు తెలియని వ్యక్తులు ఏదైనా లింకు పంపిస్తే ఓపెన్ చేయవద్దని ఓపెన్ చేసి డబ్బులు పంపించి మోసపోవద్దని సూచించారు ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే జాతీయ సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మర్కూక్ పోలీస్ కానిస్టేబుల్ లు, ఎంపీపీ పాండు గౌడ్,హరి పంతులు,మేకల కనకయ్య, క్రాంతి కుమార్,కిషన్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మీడియా సెంటర్ ప్రారంభం

**- జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్,మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎం.సి.ఎం.సి)ని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను, ఎం.సి.ఎం.సి పనితీరుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎం.సి.ఎం.సి) ఏర్పాటు ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం,పత్రికల్లో ప్రచురించిన రాజకీయ ప్రకటనలు అభ్యర్థి ఎన్నికల వ్యయంలో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.శాటిలైట్ ఛానల్ లు, కేబుల్ నెట్‌వర్క్‌లు,సోషల్ మీడియా,ఈ పేపర్ లో ప్రకటనలు, బల్క్ ఎస్.ఎం.ఎస్,వాయిస్ మెసేజ్ లు, ఇతర ఆడియో-వీడియో విజువల్ మీడియాలతో సహా రాజకీయ ప్రకటనలను ఎం.సి.ఎం.సి నుంచి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే విడుదల చేయాల్సి ఉంటుందని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు.సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు.ఎన్నికలు పారదర్శకంగా,నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు మీడియా సహకారం అందించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా పౌర సంబంధాల అధికారి బండి పల్లవి,అడిషనల్ పౌరసంబంధాల అధికారి కె.శ్రీనివాస రావు,ఎం.సి.ఎం.సి బృంద సభ్యులు శ్రీధర్ సురునేని,కన్న పరశురాములు,యూ.మణి కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్

- నిబంధనలను ఖచ్చితంగా అమలుపరచాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ(మార్చి 20):

పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధనలను కఠినంగా అమలు పరచాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టరేట్ లో ని సమావేశ మందిరంలో పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ లో భాగంగా ఎఫ్.ఎస్.టి.,ఎస్.ఎస్.టి.,వి.ఎస్.టి. టీమ్ ల నిర్వహణ తీరును కలెక్టర్ సమీక్షించారు.ముందుగా ఎన్నికల విధులపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ నిర్వహించి అధికారులకు అవగాహన కల్పించారు.అనంతరం జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మాట్లాడుతూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పై పూర్తి స్థాయిలో అవగాహన పొందితేనే కఠినంగా అమలు పరచ గలుగుతామన్నారు.ఫ్లైయింగ్ సర్వలేన్స్,స్టాటిస్టికల్ సర్వలేన్స్, వీడియో సర్వలేన్స్ బృందాల పర్యవేక్షణ పటిష్టంగా ఉండాలన్నారు.ఒక రోజులో 24/7 గా 3 విడతలుగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు సమయపాలన తప్పనిసరిగా పాటించాలన్నారు.సి-విజిల్ యాప్ ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదును స్వీకరించి రిజిస్టర్ లో నమోదు చేస్తూ చర్యలు తీసుకోవాలన్నారు.డబ్బు,మద్యం పంపిణీ అవుతున్నట్లు,అక్రమంగా తరలిస్తున్నట్లు నిర్ధారించుకున్న తర్వాతనే వారిపై కఠిన తరంగా వ్యవహరిస్తూ ఎఫ్.ఐ.ఆర్. బుక్ చేయాలన్నారు.ఎన్నికలలో ప్రతి ఒక్కటీ సూక్ష్మ స్థాయిలో పరిశీలన జరగాలన్నారు.ఎన్నికల విధులలో నిర్లక్ష్యం తగదని,ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్,రెవిన్యూ అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్,జనగామ, ఘన్పూర్ (స్టేషన్) ఆర్డీఓ లు కొమరయ్య,వెంకన్న,జడ్పి సి.ఈ.ఓ. అనిల్ కుమార్,కలెక్టరేట్ ఏ.ఓ.రవీందర్,ఎలక్షన్ పర్యవేక్షకుడు శ్రీనివాసరావు,ఈ.డి.ఎం.దుర్గా రావు,ఎఫ్.ఎస్టీ,ఎస్.ఎస్టీ, వి.ఎస్టీ బృందాల అధికారులు పాల్గొన్నారు.

# చిటకోడూర్ రిజర్వాయర్ పరిశీలన,త్వరితగతిన పనులు పూర్తి

## – జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**
జిల్లాలోని చీటకోడూరు రిజర్వాయర్ ను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుదవారం సందర్శించి పరిశీలించారు.ఈ సందర్బంగా డ్యాం యొక్క ఆయకట్టు,తాగునీరు,తదితర వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.అలాగే ధర్మసాగర్ రిజర్వాయర్ నుంచి ఆర్ఎస్ ఘనపూర్,అశ్వారావుపల్లి మీదుగా ఈ డ్యాం లోకి నీరు చేరుతుందని తెలిపారు.రిజర్వాయర్ (డ్యాం) కు సంబంధించిన మరమ్మతుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అదే విధంగా రిజర్వాయర్ కు చెందిన భూ సేకరణకు సంబంధించి 75 ఎకరాలు పరిశీలనలో ఉందన్నారు.త్వరలోనే క్షేత్రస్థాయిలో ఎస్ఆర్ఎస్పి అధికారులతో సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. అనంతరం గండిరామారం రిజర్వాయర్ కు సంబందించిన పంపింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ సుధీర్,ఇ.ఇ లు మంగిలాల్, రవి,ఏఈ రాజేష్,ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మార్కుక్ మండలంలో ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు



**మన సాక్షి గొంతుక : మర్కుక్ మార్చి 20**
ఈటల రాజేందర్ జన్మదిన సందర్భంగా మార్కూక్ లోని శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కేక్ కటింగ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు సాయిరెడ్డి రాంరెడ్డి, సింగం సత్తయ్య, రమేష్ గుప్త,రాజేందర్ సింగ్, తడురి మహేష్ గౌడ్,సుర్వి కృష్ణమూర్తి,చంద్రం,నగేష్,కిషోర్ రెడ్డి,క్రాంతి, మహేందర్, మైసిగారి బాలకృష్ణ,సంజీవ్ రెడ్డి,పుట్ట అంజి,ప్రవీణ్, కొండల్,విక్కీ,శేఖర్,అశోక్, దండు మహేష్,టింకు కార్యకర్తలు పాల్గొన్నారు.





# చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలిపించాలని పార్టీ నేతలకు దిశ నిర్దేశం

**మన సాక్షి గొంతుక :తెలంగాణ బ్యూరో**
రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను గెలుపుకు కృషి చేయాలని, మే 13 న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలకు పార్టీ బలోపేతానికి విస్తృత సమావేశాలు చేపట్టాల ని దిశ నిర్ధేశం విధివిధానాలు పలు సూచనలు చేశారు. పార్టీ గెలుపుకు కార్యకర్తలు శక్తి వాంఛన లేకుండా కృషి చేయాలని పలు సూచనలు సలహాలు చేశారు. ప్రతి కార్యకర్తను కలిసే ప్రయత్నం చేయాలని , ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ అండగా నిలవాలన్నారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి. ప్రకాష్ గౌడ్ , జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ,సబితా ఇందిరా రెడ్డి , కాలే యాదయ్య , అరెకపూడి గాంధీ , ఎమ్మెల్సీలు, మున్సిపల్ చైర్ పర్సన్ కోలన్ సుష్మా,మహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్,షాబాద్ మున్సిపాలిటీ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దూడల వెంకటేష్ గౌడ్, గౌరవ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, పార్టీ అధ్యక్షుడు దూడల వెంకటేష్ గౌడ్ ,జడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్ , ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్ , వైస్ ఎంపీపీ నీల మోహన్ నాయక్ , మండల పార్టీ అధ్యక్షులు చంద్రారెడ్డి , సీనియర్ నాయకులు గణేష్ గుప్తా , పిఎసిఎస్ చైర్మన్ బుర్కుంట సతీష్ , సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ లో మెదక్ పార్లమెంట్ పరిధిలోని సిద్దిపేట్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశం





**మన సాక్షి గొంతుక : గజ్వేల్ మార్చి 20**
గజ్వేల్ పట్టణంలోని పిఎన్ఆర్ ఫంక్షన్ హాల్లో మెదక్ పార్లమెంట్ పరిధిలోని సిద్దిపేట్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి మెదక్ బిజెపి అభ్యర్థిమాధవనేని రఘునందన్ రావు పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ మెదక్ ఎంపీ సీటును భారీ మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మెదక్ నియోజకవర్గంలోని అన్ని మండలాల బిజెపి నాయకులు .మండల మోర్చాల నాయకులు,శక్తి కమిటీ, బూత్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.బిజెపి నాయకులు మోర్చాల నాయకులు శక్తి కమిటీ నాయకులు బూత్ కమిటీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ప్రధాన మంత్రి మోడీ అమలుపరిచిన అన్ని పథకాలను ప్రజల మధ్యలకు తీసుకెళ్లాలని వాటి గురించి ప్రజలకు వివరించాలని తెలియజేశాడు.

# బీఆర్ఎస్ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ను మర్యాద పూర్వకంగా కలిసిన దారిశెట్టి రాజేష్



**మన సాక్షి గొంతుక ప్రతినిధి,కోరుట్ల**
కోరుట్ల నియోజకవర్గం లోని మల్లాపూర్ మండలం రాఘవపేట గ్రామంలో బుదవారం రోజున జరిగిన శ్రీ లక్ష్మివెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలో ముఖ్య అతిథిగా నిజామాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ హాజరైనారు.బాజిరెడ్డి గోవర్ధన్ ను కోరుట్ల మండల బిఆర్ఎస్ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ ,మాదాపూర్ పాక్స్ చైర్మన్ గడ్డం ఆదిరెడ్డి , గ్రామ శాఖ అధ్యక్షుడు బయ్యాని మారుతి , కాశిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

## మను మెటర్నిటీ జనరల్ హాస్పిటల్ ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లా



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**
ప్రజలకు మంచి నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ వారి మన్ననలు పొందాలని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి కోరారు.బుధవారం జిల్లా కేంద్రంలోని స్వర్ణ కళా మందిర్ రోడ్,గణేష్ వాడలో ఏర్పాటు చేసిన మను మెటర్నిటీ జనరల్ హాస్పిటల్ ను ఆయన ముఖ్య అతిధిగా హాజరై స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా హాస్పిటల్ లో ఈసీజీ,జనరల్ వార్డు తదితర గదులను కూడా ప్రారంభించారు.అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన హాస్పిటల్ యాజమాన్యం కి శుభాకాంక్షలు తెలిపారు..

**పరివార్ గ్రాండ్ రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లా.......**
జనగామ జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్ వైపున ఉన్న ఐడిఎఫ్.సి బ్యాంకు బిల్డింగ్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన పరివార్ గ్రాండ్ రెస్టారెంట్ ను బుధవారం జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే పల్లా లంచ్ చేశారు.అనంతరం రుచికరమైన భోజనాలతో రెస్టారెంట్ అభివృద్ధి చెందాలని కోరారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ :**
ముస్లిం సోదరులు సుఖ సంతోషాలతో ఉండాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు.పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత,మత సామరస్యానికి ప్రతీక అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ ఆవరణలో ఉన్న జామియా మసీద్ లో మైనారిటీ నాయకుల ఆధ్వర్యంలో రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లింల కోసం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే పల్లా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉప వాస దీక్ష విడిపించారు.సర్వమత సారం ఒక్కటేనని,మనుషులంతా సోదర భావంతో ఉండాలన్నారు.మసీద్ కి సంబందించిన నిర్మాణం కూడా నేనే చేపడుతానని హామీ ఇచ్చారు.గత 10 సంవత్సరాలు ఎలా సుఖ సంతోషాలతో ఉన్నారో అలానే ఉండాలని కోరుకుంటున్నానన్నారు.అనంతరం జనగామ ముస్లిం సోదరులు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ పోకల జమున, వైస్ చైర్మన్ మేకల రామ్ ప్రసాద్,పెద్ది రాజిరెడ్డి,బద్దిపడగ కృష్ణారెడ్డి,మైనార్టీ నాయకులు మహమ్మద్ ఎజాజ్,షకీల్,సమద్,మసిహూర్ రెహమాన్,యాకూబ్ పాషా,సలీం,జహంగీర్,గులాం తదితరులు పాల్గొన్నారు.

# రైతు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతి...



**మన సాక్షి గొంతుక ఓదెల:**
ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో గుండారం రాజయ్య అనే రైతు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందాడు గుండారం రాజయ్య చనిపోవడంతో బంధువులు సంఘటన స్థలానికి చేరుకొని బంధువులు విలపించిన తీరు గ్రామస్తులను కన్నీరు పెట్టించింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఉదయం తన కౌలు చేసే పొలానికి నీళ్లు పెట్టడానికని వెళ్లె దారిలో ప్రమాదవశాత్తు రాత్రి సమయంలో గాలికి తెగి పడిన విద్యుత్ తీగలను గమనించక పోవడంతో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై చనిపోయినట్లు తెలిపారు తెల్లవారుజామున గుండారం రాజయ్య అనే రైతు కవులు చేసే పొలానికి నీళ్లు పెట్టపోయి ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తలిగి మృతి చెందారని తెలిపారు.మృతిని కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు మండలంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కావడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఉప్పల వెంకటేష్



**మన సాక్షి గొంతుక :కల్వకుర్తి**
ఇటీవల కాలంలో బిఎస్పీ పార్టీకి రాజీనామా చేసి కెసిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన నాగర్ కర్నూల్ బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి అయినటువంటి మాజీ పోలీస్ ఉన్నతాధికారి ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ శ్రీ ఉప్పల వెంకటేష్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఇంటిలో మర్యాదపూర్వకంగా కలిసి పార్లమెంట్ ఎన్నికల గురించి చర్చించడం జరిగింది.ఈ సందర్భంగా రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా గెలిపించుకుంటామని ఉప్పల వెంకటేష్ అన్నారు.

# గతేడాది మాదిరిగా అసాధారణంగా ఫీజులు తీసుకోవాలి





**- స్కూల్ ఫీజులు పెంచకూడదు**

**- పాఠశాలకు క్రిస్టియన్ మిషనరీలు, దాతలు నిధులు సమకూరుస్తున్నందున ఆర్థికంగా వెనుకబడిన తల్లిదండ్రులకు రాయితీలు కల్పించాలి**

మన సాక్షి గొంతుక :శంషాబాద్

ఇన్ఫాంట్ జీసస్ ఇంటర్నేషనల్ స్కూల్, శంషాబాద్.పేరెంట్స్ అసోసియేషన్ సమావేశం 19మార్చి 2024- కొన్ని సమస్యలను చేపట్టడానికి తీర్మానం- సంస్థ యొక్క ప్రతిష్టను కాపాడటం- విద్యార్థులు మరియు తల్లిదండ్రుల సంక్షేమం - శ్రద్ధ అవసరం- మెమోరాండం సమర్పించబడింది-పేద విద్యావేత్తలు మరియు క్రమశిక్షణా రాహిత్యానికి దారితీసే అధిక రద్దీ తరగతులు. జాతీయ విద్యా విధానం-2020 ప్రకారం 1:30 విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తిని నిర్వహించాలి.స్కూల్ ఫీజులు పెంచకూడదు - గతేడాది మాదిరిగా అసాధారణంగా ఫీజు పెంచారు. పాఠశాలకు క్రిస్టియన్ మిషనరీలు, దాతలు నిధులు సమకూరుస్తున్నందున ఆర్థికంగా వెనుకబడిన తల్లిదండ్రులకు రాయితీలు కల్పించాలి.సురక్షితమైన తాగునీరు - నెలవారీ ప్రాతిపదికన ఆర్ఓ ప్లాంట్‌కు నిరంతర నిర్వహణ అందించబడుతుంది. వైరల్ గొంతు ఇన్ఫెక్షన్లు మరియు జీర్ణ రుగ్మతలకు కారణమయ్యే ఫిల్టర్ చేయని నీరు. ఏ పి ప్రభుత్వ పాఠశాలలు ప్రవేశపెట్టిన విధంగా పిల్లలను హైడ్రేట్‌గా ఉంచడానికి వాటర్ ఇంటెక్ బెల్స్ ప్రారంభించాలి.విపరీతమైన పుస్తకాల ఖర్చు - పుస్తకాల పేరుతో తల్లిదండ్రులను దోచుకోవడం. పాఠ్య పుస్తకాలు మరియు నోట్‌బుక్‌లను నిర్వహణలో విక్రయించకూడదు. నిర్దిష్ట కంపెనీ పుస్తకాల జాబితాను తరగతుల వారీగా ఇవ్వాలి, తద్వారా తల్లిదండ్రులు వాటిని బహిరంగ మార్కెట్‌లో కొనుగోలు చేయవచ్చు.టాయిలెట్ల నిర్వహణ దుర్వాసన, పాత భారతీయ టాయిలెట్లు పిల్లల బలానికి సరిపోవు. విద్యా హక్కు చట్టం అమలు కోసం బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ సిఫారసు చేసిన సర్వశిక్షా అభియాన్ కింద నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం క్లీన్ వెస్ట్రన్ టాయిలెట్‌లను వరుసగా 1:40 1:25తో బాలురు, బాలికలకు ఫ్లోర్ వారీగా అందుబాటులో ఉంచాలి పేద విద్యావేత్తలు, అసంపూర్తిగా ఉన్న సిలబస్, అనవసరమైన పాఠ్యేతర కార్యకలాపాలు- ఫలితంగా విద్యా సంవత్సరంలో పని గంటలు మరియు రోజులు వృధా అవుతాయి. దాదాపు ప్రతి నెలా తల్లిదండ్రులపై అనవసర ఆర్థిక భారం. అకడమిక్ క్యాలెండర్‌కు ఖచ్చితంగా కట్టుబడి ఉండటం మరియు యాజమాన్యం శ్రద్ధ వహించాల్సిన ప్రతి విద్యార్థి యొక్క విద్యావేత్తలను నిరంతరం పర్యవేక్షించడం అవసరఓ

కిక్కిరిసిన బస్సులు - ప్రయాణిస్తున్నప్పుడు పిల్లలను నిలబడేలా చేయడం. రవాణా ఛార్జీలను ఇంకా పెంచుతున్నారు. గత విద్యా సంవత్సరం ఫీజునే కొనసాగించాలని అభ్యర్థన.

యోగ్యత లేని మరియు అసమర్థమైన బోధనా ఫ్యాకల్టీని పాఠశాలలో చేర్చడం వలన పిల్లలు అసమర్థంగా బోధించబడతారు. విద్యార్థులు కూడా ఇంగ్లీషులో మాట్లాడరు మరియు దాదాపు ప్రతి విద్యార్థి అపరిశుభ్రమైన భాషను ఉపయోగిస్తున్నారు, ఇది సిబ్బంది, యాజమాన్యం సరైన పర్యవేక్షణ,క్రమశిక్షణ లేకపోవడం వల్ల సంభవిస్తుంది.శారీరక దండనలు కఠినంగా నిషేధించబడతాయి మరియు విద్యార్థులను కొట్టడం మరియు అసభ్యంగా ప్రవర్తించడం మానుకోవడానికి యాజమాన్యం ఉపాధ్యాయులకు అవగాహన కల్పించాలి.అధిక ధర కలిగిన గుర్తింపు కార్డులు, టై, బెల్ట్, సాక్స్, మొదలైనవి- పేరెంట్ అసోసియేషన్ మరియు ఆమోదంతో సంప్రదించిన తర్వాత మాత్రమే ధరను సేకరించాలి.యాజమాన్యం పాఠశాల కార్యకలాపాలలో భాగంగా తల్లిదండ్రుల సంఘాన్ని ఏర్పాటు చేయాలి, సలహాలను తీసుకోవాలి, రోజువారీ పరిణామాల గురించి తరచుగా తరచుగా నెలవారీ ప్రాతిపదికన తెలియజేయాలి.పరిగణించడానికి సంతోషించండి.మీ నమ్మకంగా,ఎం .ఈ .ఓ ., డి .ఈ .ఓ, సెక్రటరీ,ఎహ్ఎసి కి కాపీ. అందజేయడం జరుగుతుందని ఈ సందర్భంగా,ఇన్ఫాంట్ జీసస్ ఇంటర్నేషనల్ స్కూల్ పేరెంట్స్ అసోసియేషన్ - శంషాబాద్, ఇన్ఫాంట్ జీసస్ ఇంటర్నేషనల్ స్కూల్,ఫాదర్ ప్రిన్సిపల్ ఆనంద్ కు మెమొరండం ఇవ్వడం జరిగినది .ఇంటర్నేషనల్ స్కూల్ పేరెంట్స్ అసోసియేషన్ తరపున మేమందరం మేమందరం ఒక అసోసియేషన్ గా ఏర్పడి స్కూల్ యాజమాన్యాన్ని కాదని కలవడం జరిగింది అందులో సమస్యల గురించి మెమోరండం ఫాదర్ కి ఇవ్వడం జరిగింది అందులో మొదటి పాయింట్ ఏంటిది అంటే ఒక్కొక్క క్లాస్ రూమ్ లో 60 మంది పిల్లలను ఉండడంవల్ల టైం సరిగ్గా సరిపోవడం లేదు పిల్లలు కూడా డల్లవడం అవుతున్నారు కాబట్టి మా సమస్య ప్రధానమైన సమస్య అది తీసుకొని ఇస్తున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పేరెంట్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# గడ్డం వంశీకి పెద్దపెల్లి ఎంపీ టికెట్ కేటాయించాలి

మన సాక్షి గొంతుక మార్చి 20/చెన్నూర్:



గడ్డం వంశీ అన్న యువసేన చెన్నూర్ మండల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జాడి రాజేందర్ ఆదేశాల మేరకు ప్రెస్ మీట్ నిర్వహించారు.పెద్దపెల్లి పార్లమెంట్ లోని ఏడు నియోజకవర్గాలు అయిన అటువంటి చెన్నూర్ మంచిర్యాల బెల్లంపల్లి రామగుండం పెద్దపెల్లి మంథని రైతు కార్మికులు ఉద్యోగులు విద్యార్థులు యువత ముసలి అవ్వలు ప్రతి ఒక్కరు కూడా కాంగ్రెస్ పార్టీ నుండి పెద్దపెల్లి పార్లమెంట్ ఎంపీ టికెట్ (కాకా )వెంకటస్వామి మనవడు చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి తనయుడు వంశీ కి సీట్ ఇస్తే మేము భారీ మెజారిటీ తో స్వచ్ఛందంగా గెల్పించుకుంటం అని అంటున్నారు.కావున కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ పార్టీ పెద్దలు తెలంగాణ రాష్ట అధ్యక్షులు తెలంగాణ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దీపదాస్ మున్సి ఆలోచన చేసి గడ్డం వంశీ కి పెద్దపెల్లి పార్లమెంట్ సీట్ ఇవ్వగలరు అని కోరుచున్నా%శీ% అన్నారు.తెలంగాణ రాష్ట్ర మరియు దేశ రాజకీయాలు ఏలిన రాజకీయ కురవృద్ధుడు గ్రేట్ లీడర్ దళిత సింహం కేంద్ర మంత్రి( కాకా ) వెంకటస్వామి నుండి మొదలుకొని నేటి చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి రేపటి పెద్దపెల్లి పార్లమెంట్ ఎంపీ వంశీ చేసిన మంచి పనుల కోసం ఎంత చెప్పినా తక్కువే.అంతటి గొప్ప మనసు కలిగిన (కాకా ) వెంకటస్వామి కుటుంబం నుండి ఎంపీ గా పోటీ చేస్తున్నందుకు పెద్దపెల్లి పార్లమెంట్ ప్రజలు చేసుకున్న గొప్ప అదృష్టం. కావున అన్న ని భారీ మెజారిటీ తో గెల్పించుకుందాం అన్నారు.జైపూర్ విద్యుత్ థర్మల్ పవర్ ప్లాంట్ కానీ తెలంగాణ రాష్టం కోసం ఉద్యమం తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు వివేక్ వెంకటస్వామి కృషి ఎనలేనిది అని,రైతులు ఎరువుల కోసం పడుతున్న బాధ చూడలేక కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి 6 వేల కోట్ల తో రి ఓపెన్ చేపించిన ఘనత వివేక్ వెంకటస్వామి.గొప్ప మనసు ఉన్న కాక వెంకట స్వామి ఢిల్లీ లోని తన ఇంటిని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కోరకు ఇచ్చిన కాకా ని స్ఫూర్తిగా తీసుకొని మన ముందుకు వస్తునాడు.వంశీ ని భారీ మెజారిటీతో గెల్పించి మన పెద్దపెల్లి పార్లమెంట్ ని అభివృది పదం లో నడిపేందుకు మన వంతుగా బాగం అవుదాం అన్నారు.

# బేకరీ ప్రారంభించిన వైస్ ఎంపీపీని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే దాసరి





మన సాక్షి గొంతుక /ఓదెల

ఓదెల మండలకేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన రమేష్ బేకరి టీ-టిఫిన్ సెంటర్ ని ప్రారంభం చేసిన అనంతరం వైస్ ఎంపీపీ జీల తిరుపతిని ఘనంగా సన్మానించిన పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిని ఘనంగా సన్మానించినారు అనంతరం ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ,, పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పార్టీ పూర్తి వైభవం కోసం కార్యకర్తలు కృషి చేయాలని అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులను గెలిపించాలని కార్యకర్తలకు ఈ సందర్భంగా పిలుపునిచ్చినారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జీల తిరుపతి మాజీ సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి. మార్క రమేష్. మార్క రవి. ఓదెల మల్లన్న ఆలయ కమిటీ డైరెక్టర్లు డాక్టర్ సతీష్. చింతం వెంకటస్వామి. చింతం మొగిలి.కుమార్.శ్యామ్. తదితరులు పాల్గొన్నారు.

# టాటా సుమోలో తరలిస్తున్న పిడిఎస్ బియ్యం

**చాకచక్యం తో పట్టుకున్న బచ్చన్నపేట పోలీసులు**



మన సాక్షి గొంతుక/ బచ్చన్నపేట మండలం

పిడిఎస్ బియ్యం తరలించడంలో కొత్త ఐడియాలతో పుష్పరాజులు తయారయ్యారు. ఎవరికి కనపడకుండా టాటా సుమోలో తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని బచ్చన్నపేట పోలీసులు పసిగట్టారు. వివరాల్లోకి వెళితే జనగామ జిల్లా బచ్చన్నపేట మండల పోలీస్ సిబ్బంది, హెడ్ కానిస్టేబుల్ నర్సిరెడ్డి తన



సిబ్బందితో బచ్చన్నపేటలో పెట్రోలింగ్ చేస్తుండగా, అక్రమంగా టాటా సుమోలో పిడిఎస్ బియ్యం రవాణా చేస్తున్నారని నమ్మదగిన సమాచారం రాగా, కొన్నే నుండి బచ్చన్నపేటకు వస్తుండగా తమకు ఎదురుగా ఒక టాటా సుమో వాహనం టీఎస్ 08 హెచ్ ఎన్ 4467 అనుమానాస్పదంగా వెళ్తుండగా అట్టి వాహనాన్ని తనిఖీ చేయగా అందులో పిడిఎస్ బియ్యం సుమారు 6 క్వింటాల్ బియ్యం ఉన్నాయి. వెంటనే అట్టి డ్రైవర్ ను విచారించగా అతని పేరు గుగులోతు శంకర్ తండ్రి లక్ష్మణ్ నాయక్ గ్రామం వట్టిపల్లి అని, వెంటనే పోలీస్ స్టేషన్ కు నిందుతుడిని మరియు వాహనాన్ని తీసుకువచ్చి కేసు నమోదు చేశారని ఎస్ ఐ కె. సతీష్ తెలిపినారు. హెడ్ కానిస్టేబుల్ పోలీస్ సిబ్బందిని సీఐ సాయి రమణ , ఎస్ఐ సతీష్ అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిడిఎస్ బియ్యాని అక్రమంగా ఎవరైనా తరలించినట్టుగా సమాచారం తెలిస్తే వెంటనే కాల్ చేసి సమాచారం తెలియజేయగలరని కోరారు. అట్టి వివరాలు తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయని, అక్రమార్కులను పట్టుకోవడంలో పోలీసులు ముందు ఉంటారని తెలియజేశారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో అవకాశం కల్పించాలి..

**- తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వేముల బాలరాజు నేత...**



మన సాక్షి గొంతుక /రఘునాథపల్లి.

పద్మశాలి కులస్తులు చైతన్యంగా ఉంటేనే భవిష్యత్తులో అన్ని రంగాల్లో రాణించవచ్చని పార్లమెంటు ఎన్నికల్లో అన్ని పార్టీలు పద్మశాలి కులస్తులకు అవకాశం కల్పించాలని తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల బాలరాజు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల్లో పద్మశాలీలు అత్యధికంగా ఉన్న స్థానాల్లో అవకాశం కల్పించాలని అన్ని పార్టీలకు కోరడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా నూతన కమిటీలు ఏర్పాటుతోపాటు సంఘం బలపేతానికి కృషి చేస్తామని ఆయన వివరించారు.బడ్జెట్ సమావేశంలో పద్మశాలి కార్పొరేషన్ కు ప్రత్యేకంగా ప్రతి సంవత్సరం 25 వందల కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు పద్మశాలి కార్మికులు గుర్తింపు కార్డులతో పాటు వారికి బ్యాంకు రుణాలు. అందించే ఆదుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి రాష్ట్ర నాయకులు సామల పరమేశ్వర్, క్యామ వెంకటరమణ, పరికిపండ్ల అశోక్, గద్దె వెంకటరామయ్య.. జనగామ జిల్లా ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.